మోసపూరిత హామీలను నమ్మొద్దు

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

చెరువులో మట్టిని తవ్వుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, మే 7: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజ లు వారి మాటలు మళ్లీ నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూ చించారు. మంగళవారం ఆయన మక్తల్ అ సెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ఎండీ సలీంతో కలిసి ఊట్కూర్, పెద్దజట్రం గ్రామాల్లో ఎన్నికల ప్ర చారంలో పాల్గొన్నారు. ఊట్కూర్, పెద్దజ ట్రం చెరువుల్లో ఒం డ్రు మట్టిని తొల గిస్తున్న ఉపాధి కూలీలతో కలిసి పనులు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలకు విజ్ఞప్తి చే శారు. పద్నాలుగేండ్లు అలుపెరగని పోరాటం చేసిన కేసీఆర్ తెలంగాణను సాధించారని తె లిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చే యగా.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ఐదు నెలల్లోనే పథకాలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. స్వార్థంతో స్థానిక నేతలు కొందరు పార్టీని వీడి ఓట్లేయించుకునేందుకు వస్తున్నారని.. వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఆసరా పింఛన్లు పెంచకపోగా కల్యాణలక్ష్మి కింద తులం బంగారం హామీ ఏమైందో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉ న్నన్నాళ్లు తాగు నీటి తాగు నీటి సమస్య లేద ని, కరెంటు సమస్య లేదని ఇప్పుడు అవన్నీ ఎక్కడికి పోయాయో ప్రజలు అర్థం చేసుకోసుకొని బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యువజన అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, పట ణాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, శివారెడ్డి, వడ్ల మోనప్ప, సాయిలుగౌడ్, సచిన్, జాకీర్, ఆసిఫ్, ఖాలిక్ పాల్గొన్నారు.

రాజీనామా ఉపసంహరించుకుంటున్నా..

మక్తల్ టౌన్, మే 7 : మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేయడం కోసం తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మక్తల్‌లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల నాలుగు రోజుల కిందట మక్తల్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేశాని, మాజీ ఎమ్మెల్యే చిట్టెంతోపాటు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. ఇందులో ఎవరి బలవంతం లేదని కొన్ని చిన్నచిన్న కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేశానని వాటిని సరిదిద్దుకొని ఎప్పటిలాగే చిట్టెం అన్న సారథ్యంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. మద్దూర్ మాజీ జెడ్పీటీసీ సలీం, ఎంపీటీసీ ఆశిరెడ్డి, చిన్నహన్మంతు, అరవింద్‌కుమార్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలకు గుణపాఠం చెప్పాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

లాల్‌కోటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), మే 7 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని, మతాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నదని దేవరకద్ర ఎమ్మె ల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవా రం చిన్నచింతకుంట మండలంలోని బండర్‌పల్లి, లాల్‌కోట, పర్దీపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పాటుపడుతున్నదన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి చల్లా వం శీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వ ర్ణసుధాకర్‌రెడ్డి, నాయకుడు అరవింద్‌రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు నాటికి రుణమాఫీ బాధ్యత నాదే..

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, (నర్వ) మే 7 : పంద్రాగస్టు నాటికి రూ.2 లక్షల రుణమాఫీ బాధ్యత నాదే.. అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం హర్ ఘావ్–ఏక్ ఘంటే కార్యక్రమంలో భాగంగా నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి, బెక్కర్‌పల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పంద్రాగస్టు నాటికి రూ.2లక్షల రుణమాఫిని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నదన్నారు. రుణమాఫిపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మాఫీ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జలందర్‌రెడ్డి, శివంత్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కిరణ్‌ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా చికిత్స

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రణయ్, చిత్రంలో డాక్టర్లు శామ్యూల్, వివేక్‌సాగర్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 7 : గుండె నొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా అరుదైన చికిత్స అందించామని కార్డియాక్ డాక్టర్ ప్రణయ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ శామ్యూల్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌లోని ప్రణయ్ కార్డియాక్ సెంటర్‌లో డాక్టర్ ప్ర ణయ్ ఐవీఎల్ పద్ధతిలో చేసిన చికిత్స వివరాలు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన పోలీనా అనే మహిళ గుండె నొ ప్పితో వచ్చింది. పరీక్షించిన త ర్వాత ఆమెకు ఐవీఎల్ అనేది గుండె దమనుల్లో ఉన్న కాల్షియంని బ్రేక్ చేసి స్టంట్ అమర్చడానికి దోహదపడినట్లు తెలిపారు. ఇది మొదటిసారి అడ్వాన్స్‌డ్ పరిజ్ఞానంతో చేయడం జరిగిందన్నారు. దీని వలన రోగికి బైపాస్ చేయవలసిన అవసరం లేకుండా రోగి ప్రాణాలు కాపాడవచ్చని ఆయన వివరించారు. సమావేశంలో డాక్టర్ శామ్యూల్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వివేక్, గైనకాలజిస్ట్ ని తీషా, డెర్మటాలజిస్టు ప్రతిమ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు

- తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా గెలిపించండి
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపు

కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, మే 7 : తెలంగాణాను ఆగం చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి, మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాతబస్టాండ్ ప్రాంతం నుంచి దళితవాడ, పాతబజార్, చైతన్యనగర్‌కాలనీ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. మరోవైపు బీజేపీ ప్రభుత్వం నల్లచట్టాలను తీసుకొచ్చి రైతులను ఆగం చేసిందన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పేద ప్రజలకు చేసిందేమీలేదని.. ఆ రెండు పార్టీల నాయకులు మాయమాటలతో ఓట్లు వేయించుకొని కనిపించకుండా పోతారన్నారు. ప్రజల్లో అందుబాటులో ఉండే స్థానికుడైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

స్థానికుడికే పట్టం కట్టాలి

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి
- పాలమూరు, పేట జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఇప్పటూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ సతీమణి గీతారెడ్డి

మద్దిగట్లలో మాట్లాడుతున్న పల్లె రవికుమార్‌గౌడ్

నవాబ్‌పేట, మే 7 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, స్థానికుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డికే పట్టం కట్టాలని ఆయన సతీమణి మన్నె గీతారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ఇప్పటూర్, చెన్నారెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి, కారూర్, యన్మన్‌గండ్ల గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు స్థానికేతరులని, వారికి ఓటేసి గెలిపిస్తే మళ్లీ మనకు వారు కనిపించరన్నారు. స్థానికుడిని గెలిపించుకుంటే ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటాడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నాగిరెడ్డి, చెన్నయ్య, అబ్దుల్లా, యాదయ్య యాదవ్, చందర్‌నాయక్, లింబ్యానాయక్, మెండె శ్రీను, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, మే 7 : మంగళవారం మండలంలోని ముచ్చర్లపల్లి, ఊర్కొండ, నర్సంపల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్, మే 7 : మక్తల్ మున్సిపాలిటీతోపాటు గుర్లపల్లి, చిట్యాల, అనుగొండ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మన్నెను గెలిపించాలని కోరారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, మే 7 : మండలకేంద్రంతోపాటు హిందూపూర్, గుడెబల్లూర్, కాన్‌దొడ్డి, ముడుమాల్ గ్రామాల్లో మంగళవారం రాజుల ఆశిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివరాజ్‌పాటిల్, మోనేశ్, అమరేశ్, శంకర్‌నాయక్, చెన్నయ్యగౌడ్, సంతోష్, సురేశ్, శివప్ప, వెంకటేశ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, మే 7 : మండల కేంద్రంతోపాటు ఇబ్రహీంపట్నం, రాకొండ, పూసల్‌పాడు, పెద్ద చింతకుంటలో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధికి వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని కో రారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ సూజాతాశ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు రామస్వామి, హన్మిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, బసంత్, జగదీశ్, తిరుపతయ్య, మతీన్, రవి, విష్ణుకాంత్‌రెడ్డి, వెంకటస్వామి, మల్లేశ్ పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, మే 7 : బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ధన్వాడ మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, భగవంత్‌రెడ్డి, పద్మన్న, వెంకట్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బాలరాజు, కడపయ్య, కిషన్‌నాయక్, శివారెడ్డి, చంద్రప్ప, సుధీర్‌కుమార్, నర్సిములు, శ్రీనివాసులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి..

దేవరకద్ర, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మోసకారి మాటలు నమ్మొద్దు..

భూత్పూర్, మే 7 : మండలంలోని మద్దిగట్లలో బీఆర్ఎస్ దేవరకద్ర నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పల్లె రవికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలోఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచు సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్ల మండలంలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 7 : కౌకుంట్ల మండలంలో పలు గ్రామాల్లో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముచ్చింతలలో ఎంపీపీ ప్రచారం చేస్తూ కేసీఆర్ సర్కారులో చేపట్టిన అభివృద్ధిని వివరించారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లో..

మూసాపేట, మే 7 : అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, శాఖాపూర్, కాటవరం, కందూరు, గుడిబండ, రాచాల, పొన్నకల్ తదితర గ్రామాల్లో, మూసాపేట మండల కేంద్రంతోపాటు, జానంపేట, నిజాలాపూర్, వేముల, నందిపేట, కొమిరెడ్డిపల్లి, చక్రాపూర్, పోల్కంపల్లి, తిమ్మాపూర్, అచ్చాయిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

మాగనూరు మండలంలో..

మాగనూర్, మే 7: మన్నెకు మద్దతుగా మాగనూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉశనప్ప, శంకరప్ప, ఖాజన్‌గౌడ్, హనుమంతుగౌడ్, సిద్ధారెడ్డి, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

కోస్గిలో..

కోస్గి, మే 7 : బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 8,9,14,16 13వ వార్డులతోపాటు మండలంలోని వివిధ గ్రా మాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌నర్సింహులు, డీకే రాములు, కేశవులు, వెంకట్‌రాములు, యాదయ్య, మల్లేశ్, నవీన్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

రాజాపూర్, మే 7 : మోసపురిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. మంగళవారం రాజాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రం బాగుండలంటే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు, రైతులందరూ సంపూర్ణ మద్ద తు ఇచ్చి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాల ని కోరారు. సమావేశంలో సర్పంచుల సంఘం మం డల మాజీ అధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహులు, యూత్‌వింగ్ మండ ల అధ్యక్షుడు వెంకటేశ్, రమేశ్‌నాయక్, సత్యయ్య, యాదగిరి, విజయ్, వెంకట్‌నాయక్, తిరుపతయ్య, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, మే 7 : మండలంలోని కొత్తూర్, వెలుగొమ్ముల, అయ్యవారిపల్లి, చిల్వేర్, మల్లాపూర్, బోయిన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖాబాలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, బంగారు, భీమ్‌రాజు, జంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, కృష్ణయ్య, రాములు, సత్యం, తిరుపతి, గోపాల్, జగన్ గౌడ్, సురేశ్ ఉన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, మే 7 : మండలంలోని చర్లపల్లిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మర్రిచెట్టుతండాలో శ్రీనూనాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, మే 7 :బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యూత్‌వింగ్, కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో కల్లెపల్లి, బోడ్డగుట్టతండా, నర్సింగ్‌తండా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఆనంద్ గౌడ్, రమేశ్‌నాయక్, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

మూసాపేట(అడ్డాకుల), మే 7 : మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ, దుర్గా వైన్సల వద్ద కొం తకాలంగా బీర్లు స్టాక్ లేవని మద్యం ప్రియులకు చెబుతున్నారు. మంగళవారం స్టాక్ వస్తున్నట్లు సమాచారం తెలుసుకొని అక్కడే ఉన్నారు. స్టాక్‌తో వాహనం వచ్చి ఆగిన కొద్ది నిమిషాల్లోనే బెల్టు దుకాణాలకు సంబంధించిన ఆటోలు, వాహనాల్లో నింపి తరలించేందుకు ప్ర యత్నించగా, స్థానికులు పట్టుకున్నారు. దుకాణంలో స్టాక్ ఉంచకుండా బెల్టుషాపులకు తరలిస్తే ఎలాగని నిర్వాహకులతో వాగ్వావాదానికి దిగారు. కాగా, బెల్ట్‌షాపుల్లో ఒక్కో బీరుపై రూ. 30 నుంచి రూ.50వరకు అధికంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల కోడ్ ఉండడడంతోపా టు పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్వాహకుల ఇష్టారాజ్యంగా మారింది.

ఆటోలో ఉన్న బీర్ల కాటన్లు

స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట బందోబస్తు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవినాయక్

స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి రవినాయక్

మక్తల్ టౌన్, మే 7 : ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మక్తల్ స్ట్రాంగ్ రూం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని మక్తల్ నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం, స్ట్రాంగ్ రూంలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అవసరమయ్యే వసతులన్నీ ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కృష్ణ మండలకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. అక్కడి నుంచి నారాయణపేటకు చేరుకొని పేట కలెక్టర్ శ్రీహర్షతో కలిసి స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు.

ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, మే 7 : పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి వచ్చే ఉద్యోగులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవినాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

పీవో, ఏపీవోల శిక్షణ శిబిరం పరిశీలన..

జడ్చర్ల, మే 7 : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల అధికారులు పీవో, ఏపీవోలకు మంగళవారం జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల ఏఆర్వో మోహన్‌రావు పరిశీలించారు.

రాజాపూర్‌లో మంచినీళ్ల కోసం ధర్నా చేస్తున్న దృశ్యం

తాగునీటి కోసం ఆందోళన

రాజాపూర్, మే 7 : తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలకేంద్రంలో మహిళలు ఖాళీ బిందెలతో దొండ్లపల్లి రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పంట పొలాల నుంచి తాగునీటిని బిందెలతో తెచ్చుకొనే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

బందోబస్తు సూచనలు చేస్తున్న పోలీసు అధికారులు

నారాయణపేట, మే 7 : నారాయణపేటకు ఈనెల 10వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ రానున్న సందర్భంగా మంగళవారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్, ఎస్పీజీ అధికారులు డీఐజీ జియాకుమార్, ఏఎస్పీ ప్రవీణ్‌నౌటీయల్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణంలోని ఎర్రగుట్ట వద్ద హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి అనంతరం మినీ స్టేడియంలోని బహిరంగసభ వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఏర్పాట్లు పరిశీలించిన వారిలో ఎస్పీజీ పో లీసులు, డీఎస్పీ లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, ఆర్డీవో మధుసూదన్, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలో కాంగ్రెస్ మోసం

- కోస్గి రోడ్‌షోలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్

కోస్గి రోడ్‌షోలో మట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

కోస్గి, మే 7 : కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. మంగళవారం కోస్గిలో బీజేపీ నిర్వహించిన రోడ్‌షోకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌లో జోకర్ రాహుల్‌గాంధీ అని అలాంటి జోకర్‌ను ఎవరైన ప్రధాన మంత్రిని చేస్తారా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి చెప్పే మాయమాటలకు మోసపోవద్దని సూచించారు. కేంద్రమంత్రి అమిత్‌షా మాట్లాడిన రిజర్వేషన్ల వీడియోను కాంగ్రెస్ గాంధీభవన్‌లో మార్ఫింగ్ చేసిందని ఆరోపించారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి డీకే అరుణను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్‌రమణారెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ, నాయకులు బంటు రమేశ్, నాగుపల్లి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం

నారాయణపేట టౌన్, మే 7 : మోదీ అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యంతో పేదల కడుపు నిండుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ అన్నారు. పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణ అత్యధిక మెజార్టీతో గెలువబోతుందన్నారు.

డీకే అరుణను గెలిపించాలి

మాగనూరు, మే 7 : డీకే అరుణను మహబూబ్‌నగర్ ఎంపీగా గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే భరత్‌సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నేరడ్‌గం, ఉజ్జెల్లి, భైరంపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

దోనూర్ అనన్యరెడ్డికి సన్మానం

మహబూబ్‌నగర్ అర్బన్ మే 7 : మహబూబ్‌నగర్‌లోని రాజా బహుద్దూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్‌లో ఆలిండియా మూడో ర్యాంక్ సాధించిన దోనూరు అనన్యరెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి నాయకులు రాజేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ధనుంజయరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటరాజారెడ్డి, నారాయణరెడ్డితోపాటు మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవం

మక్తల్ టౌన్, మే 7 : అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మక్తల్ మండలం కర్నీ జెడ్పీహెచ్ఎస్‌తోపాటు పంచలింగాలలో వందలాది మంది క్రీడాకారులతో కలిసి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ గోపాలం, పీఈటీలు రూప, అమ్రేష్, అనిత, స్వప్న, జయమ్మ, జాతీయ స్థాయి క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.16.47 లక్షల నగదు పట్టివేత

కృష్ణ, మే 7 : కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం కర్నాటక రాష్ట్రం రాయిచూర్ నుంచి వస్తున్న మహ్మద్ హుస్సేన్ నుంచి రూ.16,47,100 స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏఎస్సై సురేందర్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా, ఆధారాలు లేకుండా డబ్బులు తరలిస్తుండడంతో వాటిని స్వాధీనం చేసుకొని గ్రీవెస్ కమిటీకి పంపించనున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భూత్పూర్, మే 7 : వేసవిలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి అబ్దుల్ రబ్బు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల మధ్య కంపచెట్లు, మురుగు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భూత్పూర్, మే 7 : మండలంలోని తాటిపర్తికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నరేశ్‌గౌడ్(30) సోమవారం స్వగ్రామానికి ఆటోలో నుంచి జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు జిల్లా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ దవాఖానకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు రూ.45వేల ఆర్థికసాయం అదజేశారు.